# సంగ్రహణాత్మక మదింపు - 2016 - 2017
# ప్రథమ భాష - తెలుగు పేపర్ : 1
# మూల్యంకనా సూత్రాలు

**తరగతి : 9**

---

సాధారణ సూచనలు

1) అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.

2) కరెక్ట్ ఆన్సర్‌ను (3) తోను, కానిచో (7)తోను చూపవలెను.

3) తప్పునకు 1/8 చొ॥న ఒక్కొక్క ఆన్సర్‌కు 1/2 మార్కు కంటే ఎక్కువ తగ్గించరాదు.

4) ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.

5) అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన ఆన్సర్ దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.

6) అధికముగా (Extra) వ్రాసిన ఆన్సర్స్‌ను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.

7) కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.

8) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.

9) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.

10) పాయింట్స్‌ను బట్టి తగురీతిగా మార్కుల నీయవలెను.

11) పేజీవారీ, ప్రశ్నవారీ మార్కులను ఫస్ట్ పేజీపై వ్రాసి, సమానతను పరిశీలించి, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.

---

## పార్ట్-ఎ

**I. అవగాహన - ప్రతిస్పందన (12 మార్కులు)**

ఈ క్రింది పద్యమునకు ప్రతి పదార్థము వ్రాయుము. 1×4=4

| | | | |
|---|---|---|---|
| 1) | ఆ దుర్యోధనుడు | = | శ్రీవొందినన్ |
| | ఆ దుర్యోధనుడు | = | ఆ సుయోధనుడు |
| | అంతమాత్రమును | = | ఆ మాత్రమైనా |
| | చేయన్‌చాలడే | = | చేయడానికి ఇష్టపడడేమో |
| | కాని | = | అయితే |
| | పెంపు | = | అభివృద్ధి |

| | | |
|---|---|---|
| ఏదన్ | = | నశించునట్లుగా |
| క్రూరతకున్ | = | క్రూరత్వమునకు |
| ఓర్వరాదు | = | సహించకూడదు |
| సిరి | = | సంపద |
| నాకు+ఏల | = | నాకెందుకు |
| అందునే | = | అని అందునా |
| నా అరయు | = | నేను విచారించునట్టి |
| ఈ చుట్టాలకున్ | = | ఈ బంధువులకు |
| గ్రాసవాసః | = | తిండికి నివాసానికి |
| దైన్యంబులు | = | దీనత్వములు |
| వచ్చున్ | = | కలుగుతాయి |
| కావునన్ | = | కాబట్టి |
| కౌరవులున్ | = | కౌరవులను |
| ఏమున్ | = | మేమును |
| పొంది | = | సంధి చేసుకుని |
| శ్రీ | = | సంపదను |
| పొందినన్ | = | అనుభవించినట్లైతే |
| మోదంబు | = | సంతోషం |
| అందుట కల్గున్ | = | పొందుట జరుగుతుంది |

(లేదా)

| | | |
|---|---|---|
| మునుమును | = | ముందుగా |
| వాకున్ | = | నాకు |
| ఒక ముద్దులపట్టి | = | ఒక ముద్దుల కొడుకు |
| పుట్టెన్ | = | పుట్టాడు |
| అతండు | = | ఆ కొడుకు |

| | | |
|---|---|---|
| పుట్టి | = | పుట్టి |
| ఏడు+ఎనిమదినాళ్ళు | = | ఏడెనిమిదిరోజులు |
| పాటికలడు | = | వయస్సు కలవాడు |
| ఇంతియ | = | ఇంతైనా (కొద్దిగా కూడా) |
| పూరియ | = | గడ్డిని |
| మేయనేరడు | = | తినలేడు |
| ఏన్+చని | = | నేనువెళ్ళి |
| కడుపారన్ | = | కడుపునిండుగా |
| చన్ + కుడిపి | = | పాలు తాగింపచేసి |
| చయ్యనన్ | = | వెంటనే |
| వచ్చెదన్ | = | వస్తాను |
| దయాగుణము | = | దయ అనుగుణము |
| ఉల్లసిల్లగన్ | = | ప్రకాశించునట్లుగా |
| నన్నున్ | = | నన్ను |
| పోయి రమ్మని | = | వెళ్ళి రమ్మని |
| సుకృతంబు | = | పుణ్యము |
| కట్టికొనవు+అన్న | = | సంపాదించుకొనవయ్యా! |

2) ఈ కింది పద్యములకు పాదపూరణ చేసి, పద్యభావమును రాయుము. 1×4=4

ఫలము లెక్కొడి వారు తత్ఫల రసాస్వాద క్రియావోలురై
పలుమాఅమ్మధురత్వము న్నుతుల సంభావింతురేగాని, త
త్ఫల హేతు క్రమ వృషముందలపరెవ్వారైన నట్లే రమా
కలితుద్భోనములకు భుజించుచు నిన్నుం గన్నెత్తి యుంజూతురే.

భావం : పండ్లను తినేవారు వాటి తయ్యదనాన్ని పొగుడుతూ తింటారే కాని ఆ పండ్లనిచ్చిన చెట్టును గూర్చి ఎప్పుడైనా ఆలోచిస్తారా? అలాగే నీ కష్టంతో భోగభాగ్యాలను అనుభవించే సంపన్నులు నిన్ను కన్నెత్తి అయినా చూడరు కదా!

గాంజంబూస యనర్ఘ రత్నమగునా! కాకంబు రాయంచయౌ
నా? జోరీరగ మధువ్రతేంద్ర మగునా నట్టెమ్మ పంచాస్యమౌ

నా? జిల్లేడు సురావనీజ మగునా? నానాదిగంతంబులకు
రాజౌనా ఘనలోభి దుర్జనుడు భర్గా పార్వతీ వల్లభా.

భావం : పార్వతీ పతీ! ఓ శివా! ఎక్కడైనా, ఎప్పటికీ గాజు పూస విలువైన రత్నం కాజాలదు. కాకి రాజహంస కాజాలదు. జోరీగ తుమ్మెద కాజాలదు దున్నపోతు సింహం అవదు. జిల్లేడు చెట్టు కల్పవృక్షం కాజాలదు. అట్లాగే పిసినారి అయిన దుర్మార్గుడు రాజు కాలేడు.

ఈ క్రింది పేరాను చదివి ప్రశ్నలకు తగు సమాధానము లిమ్ము. 4×1=4

3) పుస్తకం ఎలా ఉండాలి?

ఒక డైరిలా, ఒక నేస్తం రాసిన ఉత్తరంలా పుస్తకం సన్నిహితంగా ఉండాలి.

4) నిరుత్సాహానికి ఉత్సాహాన్ని, రికామికి బాధ్యతనీ, అజ్ఞానానికైనా జిజ్ఞాసువుకైనా విజ్ఞానాన్ని, ఆర్ద్రతనూ పుస్తకం అందించగలగాలి.

5) విషయం క్లిష్టమైనా వివరణ మాత్రం స్పష్టంగా ఉండాలి.

6) పై పేరాకు తగిన శీర్షిక వ్రాయండి -

(ఇదే విధంగా విద్యార్థి వ్రాసిన ఏ ప్రశ్నకైనా మార్కు ఇవ్వబడును).

ఈ క్రింది వానికి నాలుగైదు వాక్యాల్లో జవాబులిమ్ము. 4×2=8

7) శాంతికాంక్ష పాఠ్యభాగ కవి తిక్కన.

కాలము : 13వ శతాబ్దం

రచనలు : నిర్వచనోత్తర రామాయణం, మహాభారతం 15 పర్వాలు.

బిరుదులు : ఉభయకవి మిత్రుడు, కవిబ్రహ్మ.

8) విషయ ప్రాధాన్యం ఉండి ఒక క్రమంలో సమగ్రంగా వివరించినదాన్ని వ్యాసం అంటారు.

అధిక్షేపమంటే ఎత్తి పొడుపు. ఇది వివిధ విషయాలపట్ల విమర్శ దృష్టితో వ్యంగ్య, హాస్యధోరణిలో వ్యాఖ్యానిస్తూ పరిష్కార మార్గాన్ని సూచిస్తూ సాగే సాహిత్య ప్రక్రియ.

9) గోధూళివేళ అంటే సాయం సమయం, మేతకు వెళ్ళిన పశువులన్నీ ఇళ్ళకు చేరుకోవడానికి పరుగులు తీస్తూ వస్తాయి. వాటి గిట్టల చేత రేగిన ధూళీ వాతావరణమంతా ఆవరిస్తుంది. సాయం సమయమయ్యే సమయానికి ఎర్రని కాంతులలో గోధూళి మెరిసిపోతూ ఉంటుంది. ఇలా సాయంకాలం పూట గ్రామ వాతావరణం చూడముచ్చటగా ఉంటుంది.

10) పులిని నమ్మేవిధంగ ఆవు, మంచి శపథాలు చేసింది. కఠినమైన మాటలు మాట్లాడి పెద్దలకు బాధ కలిగించేవాడు. తండ్రికి, తల్లికి ఎదురు మాట్లాడేవాడు, ఆకలితో ఉండి గడ్డిని మేస్తున్న పశువును

వెళ్లగొట్టేవాడు ఏ నరకాల్లో పడతారో, తిరిగి నీ వదదకు రాకపోతే నేను ఈ నరకాల్లో పడతాను అని పలికింది.

**క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబు లిమ్ము. 2=5=10**

11) నిర్మలమైన వెన్నెల కురుస్తున్నట్లుగా, అందమైన పూలు కుప్ప పోసినట్లుగా చురుకైన నీలపు కళ్ళలో కాంతులు విరబూయగా ఘల్లు ఘల్లుమని చిలిపి గజ్జెలు మోగుతుండగా శివుడు ఆడుతున్నాడు పాడుతున్నాడని కవి వర్ణించాడు.

ఇందులోని ఉపమానాలు ధవళత్వాన్ని ప్రతిబింబిస్తాయి. సంకేతం తెలుపు, స్వచ్ఛతకు పవిత్రతకు నిదర్శనము.

మేఘాలన్నీ ఒక్కసారిగా అలుముకున్నట్లుగా నల్ల కలువలు దిక్కులంతటా విచ్చుకున్నట్లుగా, ఒక్కసారి చీకట్లు వ్యాపించినట్లుగా, చురుకు నీలపు కళ్ళలో కాంతులు విరబూయగా పాదాలకున్న చిలి గజ్జెలు ఘల్లుఘల్లుమని మోగుతుండగా శివుడు ఆడుతూ పాడుతున్నాడు.

దీనిలో అంశాలన్నీ నీలివర్ణ వర్ణితాలు. సృష్టిలో నలుపు కూడా అద్భుతమైనదని వర్ణించారు.

ఆయన నాట్యం తామర పూలలా విప్పారి గొప్ప ఆనందాన్నిచ్చింది. కసుకొలకుల సోకులతో ఎర్రని చిగురులా సాక్షాత్కరిస్తుంది. ఇలా శివతాండవం సాగింది.

తాండవం రామదాసు ఉద్ధృతి చెందుతోందని అది ఆనందాన్నిస్తుంది అని వర్ణించడం దీనిలో ప్రత్యేకత.

(ఇంకను విద్యార్థి తన భావజాలాన్ని, పాఠ్యాంశాను సారము వ్యక్తపరచినట్లయితే దానిని పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయించవలెను).

(లేదా)

రైతు తన తాత ముత్తాలు నడచిన మార్గంలోనే నడుస్తూ తన వ్యవసాయ వృత్తిని గౌరవిస్తూ తన విధిని నిర్వహిస్తూ సమాజానికి మేలు చేస్తున్నాడు.

తన ఓపికున్నంత వరకు కష్టపడుతున్నాడు. రాజు దండం కంటే రైతు నాగలి ఎంతో గొప్పది.

రైతు ఏనాడూ తన పరిధిని దాటి గొప్పగొప్ప కోరికలు కోరలేదు. ఇతరుల వైభవాన్ని చూచి అసూయ చెందడు. ఎల్లవేళలా కష్టపడుతూనే ఉంటాడు. రైతు ఇంట కడుపునింపుకోకుండా వెళ్ళే అతిథే ఉండడం.

సమస్త సంపదల నొసగే పరిశ్రమలకు రైతు చేసే కృషియే ఆధారం. అతడి శ్రమ వల్ల ఎంతమంది సంపన్నులైనా అతనికి తిండికీ, బట్టకూ కరువే.

ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కరువు కాటకాలకు ఓర్చుకుంటూ తాను కష్టపడి సంపాదించుకున్న దానితోనే కడుపు నింపుకుంటాడు. శౌర్యం, విద్య, బుద్ధి, సత్య సంధత ఆత్మవిశ్వాసం అనే గుణాలను అంటిపెట్టుకుని జీవన పోరాటం సాగిస్తూనే ఉంటాడు. అని కవి విశ్లేషించాడు.

(విద్యార్థి ప్రశ్నకు తగిన విధంగా రైతు కష్టసుఖాలను విశ్లేషిస్తూ పాఠ్యాంతర్గతంగా రాసిన జవాబునకు తగిన విధంగా మార్కులనీయవలెను).

12) సరోజినీదేవి స్త్రీల నుద్దేశించి ఉపన్యసించారు.

బాలబాలికలకు తప్పనిసరిగా చదువునేర్పాలనినారు.

స్త్రీలకు ఓటు హక్కు, నాయకులుగా ఉండే హక్కు ఉండాలన్నారు.

చిన్న పిల్లలుగా ఉన్నప్పుడు వివాహాలు చేయరాదన్నారు.

స్వాతంత్ర్యపు హక్కులు సమర్థంగా నిర్వహించాలంటే విద్యావిషయంగా ప్రావీణ్యం గడించాలి.

పుణ్యక్షేత్రాలు దర్శించడం కంటే ప్రాణులమీద దయ కలిగి ఉండి జాతిమత భేదాలు లేని మనసుతో, ప్రజలంతా సోదరులు అనే భావనను అలవరచుకొని శరీరాన్నే పుణ్యక్షేత్రంగా చేసుకోవచ్చు. స్త్రీ తన బిడ్డల మీద ఎలాంటి ప్రేమను చూపిస్తుందో సమాజంలోని ఇతర ప్రాణుపట్ల అదే భావాన్ని ప్రదర్శించాలి.

(విద్యార్థి తన భావజాలానికి అనుగుణంగా తగిన విధంగా ప్రశ్నకు అనుగుణంగా పాఠ్యాంశమును అనుసరిస్తూ వ్రాసిన సమాధానమునకు తగిన మార్కులనీయవచ్చును).

(లేదా)

జిడ్డుకృష్ణమూర్తి గారి అభిప్రాయంతో ఏకీభవిస్తాను.

ఎందుకంటే జీవితంలో క్రమశిక్షణ చాలా అవసరం.

క్రమశిక్షణ మనసుగు, ప్రవర్తనకు దైనందిన కార్యక్రమాలకు ప్రతి విషయం అవసరమే. మనసును అదుపులో ఉంచుకోవాలంటే మంచి పుస్తకాలు చదివి గొప్ప వ్యక్తులతో మాట్లాడి విజ్ఞానాన్ని సంపాదించాలి.

ప్రవర్తనలో క్రమశిక్షణ అంటే సంస్కారవంతంగా నడుచుకోవడం దేశం పట్ల, సమాజం పట్ల, భక్తి ప్రేమ కలిగి ఉండటం పేదలను గౌరవించడం వారు చెప్పిన మంచిని అనుసరించడం పిన్నలతో స్నేహభావం కలిగి ఉండటం అవసరమైన చోట నిస్సహాయులకు చేయూత నివ్వడం సోదరభావం కలిగి ఉండి శాంతియుతమైన చక్కని జీవితం లభిస్తుంది.

(విద్యార్థి పాఠ్యాంశానుసారం క్రమశిక్షణను విశ్లేషిస్తూ తన అభిప్రాయంగా ఏకీభవించినా, ఏకీభవించక పోయినా దానికి అనుగుణంగ తగిన విధంగ మార్కులను కేటాయించవలయును).

## పార్టు - బి

13) ఎ - సముద్రం (అర్థం)

14) సి - ఎక్కువ (అర్థం)

15) బి - సుధ, పీయూషం - (పర్యాయ పదాలు)

16) సి - ఉవిదలు - (పర్యాయపదం)

17) ఎ - ఆశ (నానార్థం)

18) సి - తెల్లతామర, పులి (నానార్థాలు)

19) ఎ - ధర - (వ్యుత్పత్తి)

20) బి - ఆకాశంలో సంచరించేది (వ్యుత్పత్తి)

21) బి - గౌరవం (వికృతి)

22) ఎ - గౌరవం (ప్రకృతి)

23) డి - తూగుటుయ్యాల (సంధి ఉదాహరణ)

24) బి - సత్ + జనులు (సంధి విడదీసిన పదం)

25) డి - నఞ్ తత్పురుష (సమాసం పేరు)

26) బి - చతుర్ముఖుడు (సమాస ఉదాహరణ)

27) ఎ - తగణం (గణం గుర్తింపు)

28) బి - శార్దూలం (పద్యం పాదం గుర్తింపు)

29) సి - మత్తేభం (వృత్త గుర్తింపు)

30) ఎ - దృష్టాంతం (అలంకారం)

31) బి - ఉపమాలంకారం (అలంకారం)

32) డి - నీకు వంద వందనాలు (అలంకారం)